# 9

# సంఘం (చర్చి) గురించి క్రైస్తవులేమని నమ్ముచున్నారు

క్రొత్తనిబంధనలో సంఘం అనే అంశము ప్రధానమైన చర్చనీయాంశమైయున్నది. క్రైస్తవులు మాత్రం దీని విషయంలో కొంత నమ్మిక కల్గియున్నారు – అదేమి?

సంఘం గురించి ప్రజలకు రకరకాల అవగాహనలున్నాయి. కొందరు దీన్నెంతో ప్రాముఖ్యమైనదిగా పరిగణించుచున్నారు. కొందరనుకునేదేమంటే సంఘమే వారిని రక్షించుచున్నదని. కొందరు సంఘం అంత ప్రాముఖ్యమైనది కాదని. వారి ఉద్దేశమేమంటే ఒక వ్యక్తి యేసుద్వారా రక్షించబడిన తర్వాత ఒక మతపరమైన గుంపులో చేరనవసరంలేదని, అతడు ఏ సంఘానికి చెందినవాడన్న ప్రాముఖ్యత కూడా లేదు! వారి ఉద్దేశమేమంటే, ఎన్ని డినామినేషన్లులున్న అన్ని కూడ ప్రాముఖ్యమైనవేనని అవన్ని క్రొత్త నిబంధనకు సంబంధించినవేనని వారి ఉద్దేశం. ఒక వ్యక్తి బాప్తిస్మం తీసుకోగానే ఒక సంఘానికి కట్టుబడియుంటాడు. యేసు తన వారిని రక్షించుకున్నప్పుడు వారికోసం ఆయన మరణించినప్పుడు వారు తన దేహంలో ఒక భాగంగా నిలిచిపోతారు అనగా క్రీస్తు దేహంలోని వారిగా.

సంఘం గురించిన సత్యమేమిటి? *దేవుని విమోచనా ప్రణాళికలో ప్రాముఖ్యమైన పాత్ర వహించుచున్నది, కాబట్టి సంఘం ఎంతో అవసరమైనదని క్రైస్తవులు నమ్ముతారు.* ఇలాంటి సిద్ధాంతం ఎందుకు అంగీకరింపబడాలి? బైబిలు ప్రబోదిస్తున్న కారణంగా, సంఘాన్ని గురించి ఐదు క్రొత్త నిబంధన బోధనలున్నాయి, వాటిని చదువుదాం.

### 1. నిత్యత్వంనుండి సంఘం అనేది దేవుని ప్రణాళికలో యున్నది

పౌలు యిలా వ్రాస్తున్నాడు,

> దేవుడు మన ప్రభువైన క్రీస్తు యేసునందు చేసిన నిత్యసంకల్పము చొప్పున, పరలోకములో ప్రధానులకును అధికారులకును, సంఘముద్వారా తనయొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడవలెనని ఉద్దేశించి, శోధింపశక్యము కాని క్రీస్తు ఐశ్వర్యమును అన్యజనులలో ప్రకటించుటకును, సమస్తమును సృష్టించిన దేవునియందు పూర్వకాలమునుండి మరుగైయున్న ఆ మర్మమునుగూర్చిన యేర్పాటు ఎట్టిదో అందరికిని తేటపరచుటకును, పరిశుద్ధులందరిలో అత్యల్పుడనైన నాకు ఈ కృప అనుగ్రహించెను (ఎఫెసీయులకు 3:8–11).

దేవుడు చేసిన "నిత్య సంకల్పం ప్రకారం" "తన యొక్క నానా విధమైన జ్ఞానమును" దేవుడు "సంఘము ద్వారా" యిప్పుడు తెలియజేయవలనని ఉద్దేశించినట్టు యిది ప్రకటింపబడును, మరొక మాటలో చెప్పాలంటే సంఘము దేవుని నిత్య సంకల్పములో భాగమైయుంది. పాత నిబంధన ప్రవచనాల్లో సైతం సంఘం ప్రస్తావించబడినది. దీని విషయం ముందుగానే ఎరిగియుండి "అంత్యదినములలో పర్వతములపైన యెహోవా మందిర పర్వతము

పర్వతశిఖరమున సిద్ధరపరచబడును" అని యెషయా అంటున్నాడు (యెషయా 2:2), అతడు సంఘస్థాపన గూర్చి స్పష్టంగా చెప్పినట్లున్నాడు. అదే విధంగా దానియేలు కూడా "ఆ రాజుల కాలములలో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును దానికెన్నటికిని నాశనము కలుగదు" (దానియేలు 2:44) అంటున్నాడు.

ఈ విషయాలను యితర ప్రవచనాలను యూదులు తప్పుగా అర్థంచేసుకున్నారు. ఈ ప్రవక్తలు చెప్పే ప్రవచనాలను వీరు ఏవిధంగా భావించారంటె, ఈ లోకంలో యిహలోక సంబంధమైన రాజ్యాన్ని స్థాపించి పరిపాలించే మెస్సీయకు సంబంధించిన ప్రవచనాలని. దీనికి విభిన్నంగా, "ఈ లోకసంబంధమైనది" కాని (యోహాను18:36) రాజ్యమనబడిన సంఘాన్ని కట్టడానికి యేసు వచ్చియున్నాడు. ఇది దేవుని యొక్క నిత్య ప్రణాళిక ద్వారా స్థిరపరచబడింది. సంఘమనేది దేవుని ప్రణాళికలో తర్వాతవచ్చిన ఆలోచనయని కొందరు అనుకొంటున్నది సరిగాదు, అంటే, యూదులు యేసును రాజుగా అంగీకరించ లేదు గనుక ఈ లోక రాజ్యానికి బదులుగా – సంఘమును ప్రవేశపెట్టాడు అని అంటారు. ఈ సంఘమనేదానిని అంత ప్రాముఖ్యమైనదిగా భావించరు కాబట్టి, ఈ సంఘం నిత్యమైనదై ప్రణాళికలోవున్నదన్న సంగతి తెలియక దైవజ్ఞానాన్ని శంకిస్తారు.

## 2. సంఘమనేది అనేక రీతులుగా చిత్రీకరించబడినది

సంఘాన్ని ఈ క్రింది మాటలద్వారా వివరించడం జరిగింది:

- *"సంఘము"* – "సంఘము," అనగా "సమాజము" (Gk.: *ekklesia*) లేక "ఒక కూడిక," పిలువబడిన కొందరు వ్యక్తులు ప్రత్యేక ఉద్దేశంతో సమకూర్చబడినారు, "బైటకు పిలువబడినారు" (ఉదా॥ అపొస్తలుల కార్యములు 4:32; 5:11 చూడుము.)
- *"రాజ్యము"* – "తానే తన సంఘమును కడతానని" యేసు ప్రకటించాడు. "పరలోక రాజ్యము యొక్క తాళపు చెవిని" యిస్తానని ఆయన పేతురుతో చెప్పినాడు (మత్తయి 16:18, 19), అంటే "సంఘము" లేక "రాజ్యము" అనేది ఒకటే అని స్పష్టంచేయబడింది.
- *"కుటుంబము"* – అనగా దాని గురించి పౌలు తిమోతికి ఈలాగు వ్రాస్తున్నాడు "దేవుని మందిరములో, అనగా జీవముగల దేవుని సంఘములో జనులేలాగు, ప్రవర్తించవలెనో అది నీకు తెలియవలెనని యీ సంగతులను నీకు వ్రాయుచున్నాను. ఆ సంఘము సత్యమునకు స్తంభమును ఆధారమునై యున్నది" (1 తిమోతి 3:15).
- *"శరీరము"* – పౌలు యిలా అన్నాడు "సమస్తమును ఆయన పాదములక్రింద ఉంచి, సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను" (ఎఫెసీయులకు 1:22, 23; కొలొస్సయులకు 1:18 చూడుము).
- *"క్రీస్తు వధువు"* – క్రీస్తుకు సంఘానికి మధ్యవున్న సంబంధ బాంధవ్యం ఎఫెసీయులకు 5:23–31, మరియు రోమీయులకు 7:4లోని భార్య భర్తకున్న సంబంధం వంటిది. భర్తతో భార్య (వధువు) ఎలా సంబంధం అనుబంధం కలిగియుంటుందో అలాగే క్రైస్తవులనబడినవారు క్రీస్తుతో కలసిపోతారు.

ఈ విధంగా ఉన్న బిరుదులు సంఘం గురించిన ప్రాముఖ్యమైన సత్యాలను గురించి నొక్కి వక్కాణిస్తుంది. (1) *క్రీస్తు సంఘముపై అధికారము కల్గియున్నాడు,* ఎందు చేతనంటే, ఆయనే రాజ్యానికి రాజు మరియు దేహమునకు శిరస్సైయున్నాడు. (2) *క్రీస్తు తన శిష్యులతో ఎంతో సన్నిహితమైన అనుబంధాన్ని కల్గియున్నాడు.* క్రైస్తవులు కూడ క్రీస్తుతో ఎంతో సన్నిహితమైన సంబంధ బాంధవ్యాన్ని కల్గియన్నారు. ఎలా అంటె దేహనికి శిరస్సు ఎంత అనుబంధంగా కలిసియుంటుందో అ విధంగా. (3) ఒక కుటుంబంలో అన్నదమ్ములు అక్కచెల్లెండ్రు ఎలా కలిసి మెలసివుంటారో ఆ విధంగా అంటే దేహంలోని ఆయా అవయవాలు అంతా కలసి అనుబంధంగావుంటూ చేతికి ముంజేయి ఎలానో *ఆలాగున యేసు క్రీస్తునందు అంతా ఒక్కటే. సంఘ సభ్యులందరూ దేవుని ఆరాధించుటలో సమాన సభ్యులుగా యుంటున్నారు,* సమాజంలో సమైక్యతతో యుంటారు.

### 3. సంఘమనేది స్థానికంగాను, విశ్వ వ్యాప్తంగాను ఒకటే

యేసు యిలా అన్నాడు,

> మరియు నీవు పేతురువు; ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోకద్వారములు దానియెదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను. పరలోకరాజ్యముయొక్క తాళపుచెవులు నీకిచ్చెదను, నీవు భూలోకమందు దేని బంధించుదువో అది పరలోకమందును బంధింపబడును, భూలోకమందు దేని విప్పుదువో అది పరలోకమందును విప్పబడునని, అతనితో చెప్పెను (మత్తయి 16:18, 19).

ఈ వాక్యభాంగంలో యేసు విశ్వవ్యాప్తంగాయున్న సంఘం గురించి ప్రస్తావిస్తున్నాడు, ప్రపంచ వ్యాప్తంగాయున్న దేవుని రాజ్యం గురించి మాట్లాడుచున్నాడు. రోమీయులకు 16:16లో పౌలు "క్రీస్తు సంఘము" గురించి మాట్లాడుచున్నాడు అనగా విశ్వవ్యాప్తంగాయున్న ఒక్కటే సంఘము గురించి నొక్కివక్కాణిస్తున్నాడు. అవి "ఆసియాలోని ఏడు సంఘములను" గురించి ప్రకటన గ్రంథం 2 మరియు 3 అధ్యాయాల్లో చెప్పబడింది. "గలతీయలోని సంఘముల" గురించి గలతీయులకు 1:2 మరియు 1 కొరింథీయులకు 16:1 మాట్లాడబడింది. "సంఘము" అనే మాట స్థానికంగా కూడుకొను సంఘానికి వర్తిస్తుంది (1 కొరింథీయులకు 14:34 చూడుము). ఇక్కడ "సంఘము" అనే మాట కొత్త నిబంధనలో అనేక రీతులుగా వాడబడుచున్నప్పటికి, ఒక ప్రాముఖ్యమైన వాస్తవం ఏమనగా, *విశ్వవ్యాప్తంగా సంఘమనేది ఒక్కటే అని* పౌలు చెబుతున్నాడు, "ఒక శరీరము" (ఎఫెసీయులకు 4:4); "శరీరము" అనగా "సంఘము" (ఎఫెసీయులకు 1:22, 23).

క్రొత్త నిబంధనలో ప్రస్తావింపబడిన స్థానిక సంఘములు యేసు విశ్వవ్యాప్తంగా స్థాపించిన "ఒకే సంఘములోనివే." అవన్నీ సిద్ధాంతములోను ఆచరణలోను ఒకేలా ఉంటాయి. పౌలు యిలా వ్రాస్తున్నాడు, "సహోదరులారా, మీరందరు ఏకభావముతో మాట లాడవలెననియు, మీలో కక్షలు లేక, యేక మనస్సుతోను ఏకతాత్పర్యముతోను, మీరు సన్నద్ధులై యుండవలెననియు, మన ప్రభువైన యేసుక్రీస్తు పేరట మిమ్మును వేడుకొనుచున్నాను" (1 కొరింథీయులకు 1:10). సంఘమనేది సిద్ధాంతంలో ఐక్యత కలిగి ఒకే శరీరముగా, ఒకే ఆత్మగా, ఒకే నిరీక్షణగా, ఒకే ప్రభువుగా, ఒకే విశ్వాసం, ఒకే బాప్తిస్మం మరియు ఒకే దేవుడు అన్న విషయాన్ని అతడు నొక్కి వక్కాణించాడు (ఎఫెసీయులకు 4:4–6).

మొదటి – శతాబ్దపు సంఘం ఒకే విధంగా ఆరాధించారు (1 కొరింథీయులకు 14:33, 34; 16:1, 2), ఒకే రీతిగా నిర్వహించబడింది (అపొస్తలుల కార్యములు 14:23), ఒకే విధంగా సిద్ధాంతాన్ని బోధించినది (అపొస్తలుల కార్యములు 15). ఎవరైనా దానికి విభిన్నముగా బోధించినట్లయితే వారు తప్పు సిద్ధాంతాన్ని బోధిస్తున్న యెడల అపరాధమునకు గురి అవుతారు (గలతీయులకు 1:8, 9). ఈ రోజున అనేక డినామినేశన్లు ఆయా రకాల సిద్ధాంతాలతో వివిధ రకాలైన ఆచరణలతో కొనసాగుతుంటే విశ్వవ్యాప్తంగా ఒకే సంఘం అని అనడానికి ఎలా వీలుపడుతుంది?

## 4. క్రీస్తు సంఘానికెంతో అనుబంధంగా ఉన్నాడు

క్రీస్తుకు సంఘానికి మధ్యయున్న బాంధవ్యాన్ని కొత్త నిబంధన అనేక రీతులుగా వివరిస్తుంది.

- *క్రీస్తు సంఘాన్ని కట్టినాడు.* నేను నా సంఘాన్ని కడతాను అంటూ ఆయన తన అపొస్తలులకు చెప్పినాడు (మత్తయి 16:18).
- *క్రీస్తు సంఘాన్ని, తన స్వంతం చేసుకున్నాడు.* "నా సంఘము" అంటున్నాడు (మత్తయి 16:18). స్థానిక సంఘం అయనకు సంబంధించినది; అవన్ని కూడ "క్రీస్తు సంఘాలు" (రోమీయులకు 16:16).
- *తన స్వరక్తంతో క్రీస్తు సంఘన్ని కొన్నాడు.* ఎఫెసీలోని సంఘము యొక్క పెద్దలతో పౌలు మాట్లాడుతూ, "తన స్వరక్తంతో కొన్న దేవుని సంఘము" గురించి తెల్పుచున్నాడు (అపొస్తలుల కార్యములు 20:28).
- *క్రీస్తు సంఘానికి రక్షకుడు* ("శరీరమునకు రక్షకుడై యున్నాడు"; ఎఫెసీయులకు 5:23బి).
- *క్రీస్తు సంఘమునకు శిరస్సు, సంఘము ఆయన శరీరమైయున్నది.* "మరియు సమస్తమును ఆయన పాదములక్రింద ఉంచి, సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను" (ఎఫెసీయులకు 1:22, 23). పౌలు యిలా వ్రాస్తున్నాడు, "క్రీస్తు సంఘమునకు శిరసై యున్నలాగున పురుషుడు భార్యకు శిరసై యున్నాడు క్రీస్తే శరీరమునకు రక్షకుడై యున్నాడు" (ఎఫెసీయులకు 5:23ఎ).
- *క్రీస్తు సంఘమును ప్రేమించుచున్నాడు.* మనం ఈ విధంగా చదువుచున్నాం, "పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తు కూడా సంఘమును ప్రేమించి, అది కళంకమైనను, ముడతయైనను అట్టిది మరి ఏదైనను ... దాని కొరకు తన్ను తాను అప్పగించుకొనెను" (ఎఫెసీయులకు 5:25–27).
- *క్రీస్తు సంఘం కోసం మరణించాడు. దాన్ని పరిశుద్ధపరుచున్నారు మరియు ప్రతిష్ఠించుచున్నాడు.* ఆయన సిలువ వేయబడినాడు, "... ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదకస్నానము చేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికొరకు తన్ను తాను అప్పగించుకొనెను" (ఎఫెసీయులకు 5:25–27).
- *సంఘం క్రీస్తు యొక్క వధువుయైయున్నది.* (ప్రకటనలు 19:7–9; 21:9; 22:17

చూడుము.)

క్రీస్తు తన సంఘానికి అంత సన్నిహితునిగాయున్నాడు, కాబట్టి సంఘం మన ప్రేమ గౌరవాభిమానాలకు పాత్రుమైనది. ఈ రోజుల్లో ఎవరైన సంఘాన్ని కించపరచినట్లయితే, క్రీస్తు ప్రేమను వ్యతిరేకించినట్లే, ఆయన దేనికొరకైతే మరణించియున్నాడో, క్రీస్తు దేన్నైతే విమోచించియున్నాడో ఆ సంఘాన్ని కించపరచినట్లే సుమా! ఎవరైనా, "క్రీస్తు నాకు కావాలి, అయితే ఆయన సంఘం వద్దు," అని చెప్పితే, క్రైస్తవ్యమునకు కేంద్రమైన సంఘమును గుర్తించక పోవటమే. సంఘం పట్ల యేసుకున్నంత పట్టింపు శ్రద్ధ లాంటిది మనకు కూడా వుండాలి. మనం సంఘాన్ని ప్రేమించబద్దులమైయున్నాము. అంతే కాదు అవసరమైతే సంఘం కోసం శ్రమపడ, మరణించడానికైనా సిద్ధంగా వుండాలి.

క్రైస్తవులను హింసించడానికి సౌలు దమస్కు మార్గం గుండా వెళుతుంటే క్రీస్తు అతనికి కనిపించి యిలా అన్నాడు, "అప్పుడతడు నేలమీదపడి – సౌలా, సౌలా, నీవేల నన్ను హింసించుచున్నావని తనతో ఒక స్వరము పలుకుట వినెను – ప్రభువా, నీవెవడవని అతడడుగగా ఆయన – నేను నీవు హింసించుచున్న యేసును" (అపొస్తలుల కార్యములు 9:4, 5). సంఘాన్ని హింసించడం అంటే సౌలు క్రీస్తును హింసించుచున్నాడని అర్థం. సుమా! సంఘంతో పోల్చుకుంటున్నాడు క్రీస్తు. ఎవరైనా సంఘాన్ని కించపరిస్తే క్రీస్తును నిర్లక్ష్యం చేసినట్లే. ఎవరైతే సంఘాన్ని వదిలివేస్తారో క్రీస్తును కూడ వదిలేసినట్లే సుమా! ఇంకో విధంగా చెప్పాలంటే, ఏ క్రైస్తవుడైనా సంఘాన్ని ప్రేమించి గౌరవించినట్లయితే అతడు లేక ఆమె క్రీస్తుని గౌరవిస్తూ ప్రేమతో ఆయనకు పరిచర్య చేసినట్లే. క్రీస్తు యెడల ఒకని ఉన్న శ్రద్ధాసక్తులు సంఘంయెడల ఉన్న శ్రద్ధాసక్తుల ద్వారా వ్యక్తమవుతుంది.

### 5. యేసునిర్మించిన (కట్టిన) ఆ సంఘంలోనే రక్షణయున్నది

ఆ పెంతెకొస్తు దినాన, పేతురు చేసిన క్రీస్తును గురించిన ప్రసంగాన్ని విన్న జనులు, రక్షణ పొందుటకు వారేమి చేయవలెనో చెప్పవలసిందిగా అడిగినారు (అపొస్తలుల కార్యములు 2:37). పేతురు – మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి (అపొస్తలుల కార్యములు 2:38). అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి. "ఆ దినమందు ఇంచుమించు మూడువేలమంది చేర్చబడిరి" (అపొస్తలుల కార్యములు 2:41). ఈ విధంగా సంఘం ప్రారంభమైంది. అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయంలో చివరి భాగం కైస్తవులు యిలా ఉన్నారు అని చెబుతుంది, "ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్నవారిని అనుదినము వారితో చేర్చుచుండెను" (అపొస్తలుల కార్యములు 2:47).

రక్షింపబడినవారు సంఘానికి చేర్చబడుచుండిరి. ఈ విధంగా రక్షించబడినవారు సంఘంలో ఉన్నారు. క్రీస్తు శరీరంలో భాగంగావున్నారు, ఆయనే వారి రక్షకునిగా వున్నారు (ఎఫెసీయులకు 5:23). సంఘం అనేది రక్షించదు; గాని రక్షించబడినవారు సంఘంలో వుంటారు. ఒకవ్యక్తి రక్షించబడిన వెంటనే ప్రభువు ఆమెను లేక అతణ్ణి సంఘానికి చేరుస్తాడు (అపొస్తలుల కార్యములు 2:47). అందువల్ల ఆ సంఘంలో రక్షించబడని వ్యక్తి అంటూ ఎవరూ

వుండరు. ఎవరైతే సువార్తకు విధేయులై రక్షణ భాగ్యాన్ని పొందియున్నారో సంఘములోనికి వారిని ఆయన చేర్చుచున్నాడు. ప్రభువు యొక్క సంఘంలోని వారు వారి స్వంతంగా ఏ నిర్ణయాలు తీసుకోరు గాని ప్రభువే ప్రతి నిర్ణయం చేస్తాడు సుమా!

**ముగింపు**

సంఘమనునది ఎంతో ప్రాముఖ్యమైనదని బైబిలు బోధించుచున్నది. నీవు గనుక రక్షించ బడవలెనంటే నీవు ఆ సంఘంలోవుండాలి – యేసుకొన్న సంఘములో ఉండాలి.

యేసు దానిని ప్రేమించి, దాని రక్షణార్థమై తాను మరణించిన సంఘములో నీవు సభ్యునివి అని ఎలా చెప్పగలవు? కొత్త నిబంధన సంఘంలాంటి సంఘాన్ని వెదుక్కో. మొదటి శతాబ్దపు క్రైస్తవులు దేవుని ఎలా ఆరాధించారో అలాంటి ఆరాధించే సంఘాన్ని వెతుక్కో, అప్పటి సిద్ధాంతాన్ని బోధించిన సంఘంలాంటి సంఘాన్ని వెతుక్కో.

నీవు ఒక సారి గనుక అలాంటి సంఘాన్ని కనుగొన్నావనుకో అలాంటప్పుడు దానిలో సభ్యునిగా ఎలా చేరగలవు? కొత్త నిబంధన కాలంలో రక్షణపొందడానికి ప్రజలేమి చేశారో గమనించు – ఆనాడు పెంతెకోస్తు దినాన మూడు వేలమంది ఏమి చేశారో గమనించాలి సుమా! ఆ ప్రజలంతా పేతురు యేసును గురించి ఏమి చెబుతున్నాడో వారి వారి హృదయాలు తెరచి విన్నారు, అతడు, "మీరు సిలువవేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశ మంతయు రూఢిగా తెలిసికొనవలెనని" చెప్పెను (అపొస్తలుల కార్యములు 2:36). వారు ఆ విశ్వాసాన్ని ఒప్పుకోడానికి లేక అంగీకరించడానికి యిష్టపడుచున్నారు (రోమీయులకు 10:10; మత్తయి 10:32). పేతురు యొక్క ఆజ్ఞను శిరసావహించడానికి వారు సిద్ధంగావున్నారు: "పేతురు – మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరుశుద్ధాత్మ అను వరము పొందుదురు" (అపొస్తలుల కార్యములు 2:38). వాక్యంలో యింకా యిలా చదువుతాం, "కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి; ఆ దినమందు ఇంచుమించు మూడువేలమంది చేర్చబడిరి" (అపొస్తలుల కార్యములు 2:41).

నీవు కూడ అదే చేయవచ్చు. నీవు పాపివని గ్రహించు, మరియు ఇక పాపంలో ఉండనని నిర్ధారణ చేసుకో. నీ పాప ప్రాయశ్చిత్తం కోసం ముంచడం తీసుకో, అప్పుడు ప్రభువు కృపద్వారా క్షమించబడతావు, ఆయన తన సంఘానికి చేర్చుకుంటారు (అపొస్తలుల కార్యములు 2:47; 1 కొరింథీయులకు 12:13). మీరు ఎప్పుడైతే బాప్తిస్మము తీసుకుంటారో అప్పుడు రక్షించబడతారు (1 పేతురు 3:20, 21) ఆయన రక్షించుకొన్న ఒక సంఘంలో సభ్యులవుతారు! "క్రీస్తుయేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమ కలుగునుగాక. ఆమేన్" (ఎఫెసీయులకు 3:21).